# Andhra Jyothi

## 748 పోస్టులకు 70 వేల అప్లికేషన్లు

- **ఏఈఈ ఉద్యోగాలకు భారీగా దరఖాస్తులు**

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఉద్యోగాలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో ఏఈఈ పోస్టుకు దాదాపు 94 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. రాష్ట్రంలోని ఆరు ఇంజనీరింగ్ విభాగాల్లోని మొత్తం 748 ఏఈఈ పోస్టులను భర్తీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) గత నెల 17న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిన గడువు బుధవారంతో ముగిసింది. గడువు ముగిసే నాటికి సుమారు 70 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఉద్యోగాలకు కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) ప్రాతిపదికగా సెలెక్షన్స్ చేపడతారు. ఆబ్జెక్టివ్ టైప్‌లో 3 పేపర్లలో పరీక్షను మొత్తం 450 మార్కులకు నిర్వహిస్తారు. ఒక్కో పేపర్ 150 మార్కులకు ఉంటుంది. ఇంటర్వ్యూలు ఉండవు. ఓసీ అభ్యర్థులకు 40 శాతం, బీసీ అభ్యర్థులకు 35 శాతం, ఎస్సీ/ఎస్టీ/పీహెచ్ అభ్యర్థులకు 30 శాతం అర్హతా మార్కులుగా నిర్ణయించారు. నవంబర్ 3-5 తేదీల మధ్య పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు వారం రోజుల ముందు హాల్‌టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.